మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట



# ధాన్యం కొనుగోళ్లలో వ్యవసాయాధికారులే కీలక పాత్ర

## నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**నారాయణపేట టౌన్,అక్టోబరు 08 ప్రభాతవార్త :** వరిధాన్యం కొనుగోళ్లలో వ్యవసాయశాఖ అధికారులే కీలకపాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకువచ్చి విక్రయించేలా ఏఈఓలు రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వ్యవసాయశాఖ ఏఓలు, ఏఈఓలతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. క్లస్టర్ల వారిగా కొనుగోలు కేంద్రాల పరిదిలో ఎన్ని క్వింటాళ్ల ధాన్యం అమ్మకానికి వస్తుందనే సమాచారాన్ని ఏఈఓలు నమోదు చేసుకుని ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వం సూచించిన సన్నరకం ధాన్యాన్ని ఏఈఓలు నిర్ధారించి రైతులకు టోకన్లు ఇవ్వాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో సన్నరకానికి బదులు దొడ్డురకం ధాన్యం కొనుగోలు జరగకుండా పర్యవేక్షించాలన్నారు. గతేడాది కొనుగోళ్లలో జరిగిన పొరపాట్లను పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. వాతావరణ పరిస్థితులను బట్టి రైతులకు టోకన్లు ఇవ్వాలని వర్షానికి ధాన్యం తడిసిపోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, సివిల్ సప్లై డిఎం దేవదాసు, సహాయ వ్యవసాయ శాఖ అధికారులు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, ఏఈఓలు పాల్గొన్నారు.

## సీఎం రాకకు

# ఏర్పాట్ల పరిశీలన..

- అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం
- సీఎం రేవంత్‌రెడ్డికి ఘన స్వాగతం అందించాలి
- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

**వంగూరు, అక్టోబర్ 08 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి విజయదశమిని పురస్కరించుకొని ఆయన స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామంలో పర్యటన చేయనున్నసందర్భంగా జిల్లా అధికారులు ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా అధికారులు నిత్యం సమావేశాలను ఏర్పాటు చేసి ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణలు, కొండారెడ్డిపల్లి గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్, సీఎం సోదరుడు ఎనుముల కృష్ణారెడ్డితో కలిసి జిల్లా అధికారులు గ్రామంలో పర్యటించి జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. కొండారెడ్డిపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి రాక సందర్భంగా హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించి గ్రామాభివృద్ధి పనులపై ఇంజనీరింగ్, ఇరిగేషన్, రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ పంచాయతీ రాజ్ శాఖ, మిషన్ భగీరథ పోలీస్ శాఖల అధికారులతో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేయాలని - మిగతా4లో..

# వైద్యులు ఎల్లప్పుడు ప్రజలకు సేవలు అందించాలి...

## వైద్యులకు జిల్లా కలెక్టర్ సంతోష్ ఆదేశాలు...

**గద్వాల, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ఆదేశించారు. మంగళవారం అలంపూర్ ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని వార్డులను కలెక్టన్ పరిశీలించారు. ఆసుపత్రిలోని సిబ్బంది హాజరు పుస్తకాన్ని తనిఖీ చేసి సిబ్బంది - మిగతా4లో..



గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ సంతోష్

# పంతుళ్ల పండుగ




- నేడు సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా డీఎస్సీ నియామక పత్రాలు
- ఎల్బీ స్టేడియంలో ఏర్పాట్లు చేసిన యంత్రాంగం
- ఉమ్మడి జిల్లా నుంచి హాజరుకానున్న 1077మంది అభ్యర్థులు
- ఆయా జిల్లా కేంద్రాల నుంచి ప్రత్యేక బస్సుల్లో తరలింపు

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ నియమాకాలపై ఫోకస్ పెంచింది. ఇందులో భాగంగా ఇప్పటికే డీఎస్సీ ఫలితాలు ప్రకటించగా మూడు రోజులుగా 1:3 సర్టిఫికెట్ల పూర్తి చేసి 1:1 నిష్పత్తి ప్రకారం అభ్యర్థులు ఎంపికి కూడా పూర్తి చేసింది. ఈమేరకు మంగళవారం సాయంత్రం వరకు ఎంపికైన అభ్యర్థులకు ఫోన్ల ద్వారా సమాచారం అందించారు. నేడు హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో వారికి సీఎం రేవంత్‌రెడ్డి నియమాక పత్రాలు అందజేయనున్నారు. ఈమేరకు ఆయా జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. నేటి నుంచి ఉదయం నుంచి ఆయా జిల్లా కేంద్రాల నుంచి నేరుగా ఎల్బీ స్టేడియం చేరుకునేలా ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేశారు. ఈమేరకు

**సీఎం చేతులమీదుగా నియామకా పత్రాలు..**

డీఎస్సీ 2024కు ఎంపికైన అభ్యర్థులకు ముఖ్యమంత్రి చేతులమీదుగా నేడు నియమాక ప్రతాలు అందుకోనున్నారు. ఆయా జిల్లా కేంద్రాల నుంచి ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల్లో వారికి హైదబాద్‌లోని ఎల్బీ స్టేడియంకు తరలించి అక్కడే ఏర్పాటు చేసిన సభలో సీఎం వారికి నియామక పత్రాలు అందజేయనున్నారు. వనపర్తి జిల్లాలో 152 పోస్టులకుగానూ 123మందిని ఎంపిక చేసినట్లు జిల్లా అధికారులు తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో వివిధ కేటగిరీల్లో 231 పోస్టులకుగానూ 210మందిని అభ్యర్థులను ఫైనల్ సెలక్షన్‌లో ఎంపిక చేసినట్లు కలెక్టర్ బదావత్ -మిగతా4లో..

**నా జీవిత కల..**



ఉపాధ్యాయుడిగా నా జీవితాన్ని కొనసాగించాలని నిర్ణయించుకున్నా. గతంలో డీఎస్సీ రాసి ఓటమి చెందాను. అయినా ఎక్కడా కుంగిపోలేదు. ప్రైవేట్ రంగంలో అధ్యాపకుడిలా కొనసాగుతూ నా గమ్యం వైపు అడుగులు వేశా.నాకు చాలానమ్మకం ఉన్నది.నేను ఎలాగైనా విజయం సాధిస్తానని. నా ఓటమి నాకు గుణపాఠం అయింది. కొంత మంది హేలన కూడా చేశారు.అయినా చెలించలేదు. నా లక్ష్యం మరువలేదు. పట్టుదలతో భవి ష్యత్‌పై నమ్మకంతో అడుగు వేశా. నా కుటుంబ సభ్యులు, మిత్రుల సహకారం కూడా ఉన్నది. స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్‌లో రాణించగం ఎంతో గర్వంగా కూడా ఉన్నది.

**- అశోక్ గౌడ్, స్కూల్ అసిస్టెంట్,ఇంగ్లీష్, మక్తల్, నారాయణపేట జిల్లా**

**పాఠ్యపుస్తకాలు ప్రామాణికం..**



నేను ఎస్‌జీటీ, స్కూల్ అసిస్టెంట్ రెండు ఉద్యోగాలు సాధించా. కానీ స్కూల్ అసిస్టెంట్ బయాలజీ ఎంచుకున్న. పాఠ్యపుస్తకాలే ప్రామా ణికంగా చదివాను. గత డీఎస్సీలో రాసి ఉద్యోగం సాధించలేకపోయాను.ఈసారి ప్రణాళికలతో ఒకకసితో చదివాను. నా కుటుంబ సభ్యుల సహకారం మరువలేనిది. నా మిత్రులు కావాల్సిన వారి ప్రోత్సాహం ఎంతో ఉన్నది. ఈ జాబ్ నాకు ఎంతో అవసరం. అందుకే ప్రణాళిక బద్ధంగా చదివాను.

**- కార్తీక్, స్కూల్‌అసిస్టెంట్ బయాలజీ, చింతలోనిపల్లి, అమ్రాబాద్, అచ్చంపేట.**

**మా అమ్మ కల.. నా భవిష్యత్తు..**



మా అమ్మ ఎప్పుడూ చెబుతూ ఉండేది. ఎలాగైనా జాబ్ తెచ్చుకోవాలి అని. మేము చిన్నప్పటి నుంచి చాలా కష్టాలు చూస్తే పెరిగాం. నాకు ఇద్దరు అక్కలు. మా అమ్మా, నాన్న ఎంతో కష్టపడి మమ్మల్ని చదివించారు. శాంతినికేతన్ విద్యాలయంలో తిమ్మాజిపేటలో ఉపాధ్యాయులు ఎంతో ప్రోత్సహించారు. పెళ్లి అయ్యాక నా భర్త సహకారం కూడా ఎంతో ఉన్నది. పెళ్లి కాకముందు వరకు మా అమ్మ కల..పెళ్లి అయ్యాక ఉద్యోగం అనేది నా భవిష్యత్తు అదే అనుకున్న. 2017డీఎస్సీలో కొంత అవగాహన లోపంతో ఉద్యోగం కోల్పోయాను. ఈసారి అలా కావొద్దని ప్రణాళితో చదివి విజయం సాధించాను.

**- సమత, జడ్చర్ల, ఎస్జీటీ**

# ధాన్యం కొనుగోలు చేయాలి..

## జిల్లాలోని 189 కేంద్రాలు ఏర్పాటు.. మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్రబోయి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్రబోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 08 ప్రభాతవార్త :** వానాకాలం 2024,25 సీజన్‌లో జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు ఇబ్బంది పడకుండా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎస్.మోహన్‌రావుతో కలిసి పౌరసరఫరాల శాఖ అధికారులు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సిసిలు, ఎపిఎంలు, సహకారశాఖ అధికారులు, పి.ఏసిఎస్‌సీఈఓలు, మండల వ్యవసాయశాఖ అధికారులు, వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు, ట్రాన్స్‌పోర్టు శాఖల అధికారులతో వానాకాలం వరిధాన్యం కొనుగోలుపై సన్నాహక సమావేశం నిర్వహించి కొనుగోళ్లపై కలెక్టర్ సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల నుంచి వచ్చే ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయడానికి ఐకెపి ద్వారా 95, పిఏసిఎస్ 89 ద్వారా, డిసిఎంఎస్ 4, ఇతరులు 1 మొత్తం 189 కేంద్రాల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ధాన్యం సేకరణకు అవసరమైన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో సన్నధాన్యం, దొడ్డు రకం ధాన్యం సేకరణకు వేర్వేరుగా కౌంటర్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎకరాలలో 1,92,646 ఎకరాలలో వరిపంట సాగైనందున మొత్తం 4,48,082 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి వచ్చే అవకాశం ఉన్నదని, సన్నధాన్యం 3,85,632 మెట్రిక్ టన్నులు, దొడ్డురకం 62450 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అంచనా ఉందని, స్థానిక అవసరాలకు 89616 మెట్రిక్ టన్నులు, విత్తనం తయారీకి 89616 మెట్రిక్ టన్నులు, కొనుగోలు కేంద్రాలకు 2,31,379 సన్నరకం, 37470మెట్రిక్ టన్నులు దొడ్డురకం, మొత్తం 2,68,850 మెట్రిక్ టన్నులు కొనుగోలు కేంద్రాలకు రానున్నట్లు వ్యవసాయ అధికారులు అంచనా వేసినట్లు ఆమె తెలిపారు. ఇందులో సన్నరకం మెట్రిక్ టన్నులు ప్రభుత్వం గ్రేడ్ ఎ రకం - మిగతా4లో..

# కలెక్టరేట్‌లో బతుకమ్మ సంబరాలు..



కలెక్టర్‌లో ఏర్పాటుచేసిన బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న కలెక్టర్

## పేదల సంక్షేమమే

# ధైర్యంగా పని చేస్తాం..

## మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

**మక్తల్,అక్టోబరు 08 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తామని, ప్రభుత్వ పథకాల అమలులో దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారులకే ప్రయోజనం చేకూరుస్తామని మక్తల్ - మిగతా4లో..

## కృష్ణ తుంగభద్ర నదుల కలయిక ..

# అమ్మవారి ఆలయానికి ప్రత్యేకత...

- కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మవారి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తుంది...
- ఆలయ అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి...
- జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆల్ అమ్మవారికి పట్ట వస్త్రాలు
- సమర్పించిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ...
- మంత్రికి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ అధికారులు...



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

గద్వాల, ఇటిక్యాల అక్టోబర్ 8 ప్రభాతవార్త: కృష్ణా తుంగభద్ర నదుల కలయిక అమ్మవారి ఆలయానికి ప్రత్యేకత ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో జోగులాంబ అమ్మవారి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉందని ఆలయ అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జోగులాంబ అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మంగళవారం దేవి శరన్నవరాత్రులు బ్రహ్మోత్సవాలలో భాగంగా అలంపూర్ లోని శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన మంత్రికి దేవాలయ అర్చకులు స్వాగతం పలికారు. ముందుగా శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయం సందర్శించి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. అనంతరం శ్రీ జోగులాంబ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి పూజలు నిర్వహించిన తర్వాత, అర్చకులు అమ్మవారి ప్రసాదం, శేష వస్త్రం బహుకరించి ఆశీర్వాదాలు అందజేశారు. తదనంతరం మంత్రి ప్రస్తుతం జరుగుతున్న ప్రసాద్ పథకం పనులను పరిశీలించారు. పథకం ప్రణాళికను మ్యాప్‌లో చూసి, ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పథకం పరిసరాలను కూడా తనిఖీ చేసి, పథకం పరిసరాలను కూడా తనిఖీ చేసి , పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తి పీఠమైన శ్రీ జోగులాంబ దేవి, శ్రీ బాల బ్రహేశ్వర స్వామిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. దేవి శరన్నవరాత్రులు సందర్భంగా కళ్యాణ పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగిందని పేర్కొన్నారు. కృష్ణా, తుంగభద్ర నదుల కలయిక ఈ క్షేత్రానికి ప్రత్యేకతను ఇస్తుందని, అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ, ప్రభుత్వం ముందుకు సాగాలని ఆకాంక్షించారు, ఇక్కడ నవబ్రహ్మణుల పూజలు కారణంగా ప్రజల కష్టాలు, సమస్యలు తీరుతాయరి, ఈ ఆలయాన్ని దక్షిణ కైలాసం అని కూడా పిలుస్తారని తెలిపారు. చాళుక్య కాలంలో ఈ క్షేత్రం ఒక వెలుగు వెలిగిందని, శాతవాహనులు, బాదామి చాళుక్యుల కాలంలో ప్రసిద్ధి చెందిన క్షేత్రంగా దీనిని పశ్చిమ శ్రీశైలమని కూడా పుణ్యక్షేత్ర ఉండటం అదృష్టమని ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు. టెంపుల్ టూరిజం అభివృద్ధి, ఎకో టూరిజం పురావస్తు శాఖలతో సమన్వయం, చేసి ఈ అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ప్రగతిని సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం కేంద్రం, రాష్ట్రం నుండి కావల్సిన నిధులు సమకూర్చే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పుష్కర్, ఘాట్ దగ్గర స్నానం కోసం మంచి ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఆలయ పరిసరాలలో పెండింగ్‌లో ఉన్న ప్రసాద్ పథకం పనులను త్వరగా పూర్తి చేస్తామని ఇందుకోసం సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నవరాత్రుల సమయంలోని అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆలయ ఈవోకు ఆదేశించారు. అంతకు ముందు హరిత హోటల్‌లో జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ జిల్లా ఎస్పీ తోట శ్రీనివాస్ రావు పుష్పగుచ్చం అందజేసి, మంత్రి కి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ జిల్లా ఎస్పీ తోట శ్రీనివాస్ రావు, దేవాలయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణ, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, ఆర్డిఓ రామచందర్, ఆలయ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, ఈ ఓ పురేందర్ కు మార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్షావల్లి ఆచారి, నీల శ్రీనివాసులు, మార్కెట్, యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ కుమార్, సీనియర్ నాయకులు తనగల సీతారం రెడ్డి, జోగుల రవి, వెంకటేష్ యాదవ్, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నాగ శిరోమణి, ఆలయ కమిటీ సభ్యులు, నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు, స్థానిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



జోగులాంబ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు వెళ్తున్న రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

# బాబోయ్ దొంగలు..

- పెబ్బేర్‌లో వరుస చోరీలతో బెంబేలెత్తుతున్న ప్రజలు
- ఏటీఎం చోరీ మరువకముందు
- మరో రెండు ఇండ్లు ఒక షాపు చోరీ
- పోలీసులకు కునుకు లేకుండా చేస్తున్న దొంగలు



ఏటీఎం ను పరిశీలిస్తున్న పోలీసులు

**పెబ్బేర్ అక్టోబర్ 8, ప్రభాతవార్త:** పెబ్బేర్ లో మంగళవారం రోజు ఒక కిరణం షాపులో తెల్లవారుజామున దొంగలు పడ్డారు. కొంత నగదు సిగరెట్లు కొన్ని సామాన్లు పోయినట్టు షాప్ యజమాని ఫిర్యాదు చేశారు. దొంగలు వరుస చోరీలతో - మిగతా4లో..

## దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు

**వెల్దండ, అక్టోబర్ 08 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని బుధవార్‌పేట ఆంజనేయస్వామి దేవాలయంలో దసరా శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాతకు ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా వెల్దండ



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు పాల్గొని ప్రత్యేక పూజలు గావించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించుకోవడం ఎంతో అభినందనీయమని, దేవీ కరుణ కటాక్షాలతో ప్రజలందరు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలన్నారు. పూజలు నిర్వహించిన పూరి వజ్రలింగం దంపతులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు పూరి అనిల్, సభ్యులు జూలూరి కుమారస్వామి, సైదులు, మిర్యాల రాజయ్య, అరవింద్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయానికి కుర్చీల వితరణ..

**ఉప్పునుంతల, అక్టోబరు 08 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల కేదారేశ్వర ఆలయానికి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రూ. 40 వేల విలువ గల వంద కుర్చీలు వితరణ చేశారు. ఆలయంలో జరిగే కార్యక్రమాలకు వయో వృద్ధులు ఇబ్బందులు పడకుండా కూర్చోవడానికి కుర్చీలు లేకపోవడంతో వారు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొనే వాళ్ళని, దీంతో ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆలయానికి కుర్చీల వితరణ చేయాలని ముందుకు రావడం అభినందనీయమని పలువురు కొనియాడారు. కుర్చీలు వితరణ చేసిన వారిలో మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు పాపిశెట్టి బాలచంద్రయ్య, పాపిశెట్టి కుమారస్వామి, దాచేపల్లి కుమారస్వామి, బంధ మనోహర్, కర్ణాకర్, బిల్లుకంటిరవి, దొంతుకుమారస్వామి, భూశెట్టిశ్రీనివాసులు, బంధంబాలకృష్ణ, దాచేపల్లి రాఘవేందర్, సాయిరాంగుప్తా, ఆలయ కమిటిచైర్మన్ కట్టానారాయణరెడ్డి, కమిటిసభ్యులు కుమ్మరి ఉప్పునుంతల శేఖరాచారి, సీమర్లజంగిరెడ్డి, కొత్తపెద్దజంగిరెడ్డి, కట్టా శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఉప్పునుంతల ఆలయానికి కుర్చీల వితరణ చేస్తున్న ఆర్యవైశ్యుల బృందం

## మంత్రిని కలిసిన జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ రాధా

**ఇటిక్యాల, అక్టోబరు 08 ప్రభాతవార్త :** అలంపూర్ పట్టణంలో వెలసిన ఐదవ శక్తిపీఠం జోగులాంబ బాల బ్రహ్మేశ్వస్వామి దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మంగళవారం ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించేందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పర్యటన ఉండడంతో ఏఐసిసి కార్యదర్శి ఛత్తీసఘడ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఈ సం దర్భం గా పూజల అనంతరం మంత్రి కొండా సురేఖను ఎర్రవల్లి మండల కేంద్రానికి చెందిన జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీగా నూతనంగా నియామకమైన యు. రాధా బజారన్న కలిశారు.



మంత్రి కొండా సురేఖను కలిసిన జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ యు. రాధా

### జోగులాంబ ఆలయ చండీ హోమంలో

## మునగాల మాజీ సర్పంచ్ దంపతులు

**ఇటిక్యాల, అక్టోబరు 08 ప్రభాతవార్త :** అలంపూర్ పట్టణంలో వెలసిన ఐదవ శక్తిపీఠం జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవి శరన్నవరాత్రులు ఉత్సవాలలో భాగంగా మంగళవారం ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించేందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరయ్యారు. ఆలయ చండి హోమంలో మంత్రి ఏఐసిసి కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, ఆలయ ధర్మకర్తలు, మండల పరిధిలోని మునగాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొప్పుల జయలక్ష్మి, లక్ష్మి నారాయణరెడ్డి దంపతులు చండీహోమంలో పాల్గొని పూజలు చేశారు.



రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖను కలిసిన మునగాల మాజీ సర్పంచ్ జయలక్ష్మి నారాయణరెడ్డి

## పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర కమిటీలో భూత్పూర్ ఉపాధ్యాయులకు చోటు..

**భూత్పూర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర కమిటీ ఎంపికలు మంగళవారం హైదరాబాద్‌లో జరిగాయి. రాష్ట్ర కమిటీలో భూత్పూర్ మండల పీఆర్‌టీయూ టీఎస్ సభ్యులతో పాటు ఉపాధ్యాయులు పలువురికి చోటు దక్కిందని భూత్పూర్ మండల పీఆర్‌టీయూ టీఎస్ అధ్యక్షుడు సత్తూర్ బాల్‌రాజ్‌గౌడ్ తెలిపారు. రాష్ట్ర కమిటీలో అసోసియేట్ అధ్యక్షులుగా భూత్పూర్ మండలానికి చెందిన కొప్పోలు యాదయ్య, నరేష్ రెడ్డి, సాయిరాంగౌడ్, సాయిరాంరెడ్డి, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలిగా రేవతి, ఉపాధ్యక్షులుగా సురేందర్, ఝాన్సీ ఎంపికయ్యారని తెలిపారు. వీరి ఎంపిక పట్ల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మదన్మోహన్ యాదవ్, సుధాకర్‌రెడ్డిలతో పాటు భూత్పూర్ మండల కమిటీ హర్షం చేస్తున్నట్లు అధ్యక్షుడు సత్తూర్ బాల్‌రాజ్‌గౌడ్ తెలిపారు.



రాష్ట్ర పీఆర్‌టీయూ టీఎస్ కమిటికి ఎంపికైన సభ్యులతో పీఆర్‌టీయూ టీఎస్ ఉపాధ్యాయులు

## రేషన్ బియ్యం పట్టివేత కేసు నమోదు...

**ఆత్మకూర్ అక్టోబర్ 08 ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణం మిదుగా మంగళవారం రోజు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకొని కేసు నమోదు చేసినట్లుగా ఎస్సై బీచుపల్లి విలేకరులకు తెలిపారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సేకరించిన రేషన్ బియ్యాన్ని చాకచాక్యంగా తరలిస్తున్న ఆటోను పట్టుకొని పదికింటల రేషన్ బియ్యాన్ని స్థానిక తహశీల్దార్ చాంద్ పాషా ఆదేశాల మేరకు పరోపణ సరఫరాల శాఖ అధికారులకు అప్పగించినట్లుగా ఆయన తెలిపారు. వాహన తనిఖీలలో భాగంగా మంగళవారం ఉదయం ఆత్మకూరులోని గాంధీ చౌరస్తాలో వాహనాలు తనిఖీ చేస్తుండగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ముఠాను పట్టుకొని తహశీల్దార్ కు అప్పటించినట్లుగా ఆయన తెలిపారు. తహశీల్దార్ ఆదేశాల మేరకు పరోప సరఫరాల శాఖ గోదాం ఇంచార్జ్ చాణక్య డిప్యూటీ తహశీల్దార్ నందకిషోర్‌ర్లు ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌కు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పై పంచనామా నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదిక పంపిచినట్లుగా విలేకరులకు తెలిపారు.



అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్న ఎస్సై బీచుపల్లి

# శ్రీఅంజనేయస్వామి ఆలయంలో అఖండ భజన..

**- పాల్గొన్న పది గ్రామాల భజన బృందాలు.. - అమ్మవారి సన్నిధిలో అన్నదానాలు..**

**భూత్పూర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా ఆరో రోజైన మంగళవారం భూత్పూర్ పట్టణ కేంద్రంలోని శ్రీఅంజనేయస్వామి ఆలయంలో కొలువుధీరిన దుర్గామాత సన్నిధిలో భూత్పూర్ శ్రీఆంజనేయ భజన మండలి ఆధ్వర్యంలో అఖండ భజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం ఉదయం పది గంటల నుంచి రాత్రి 10గంటల వరకు 12గంటల పాటు అఖండ భజన సాగింది. ఏకధాటిగా సాగిన ఈ అఖండ భజనలో భూత్పూర్ పట్టణ, రూరల్, మహబూబ్‌నగర్ రూరల్ ప్రాంతాల్లోని పది గ్రామాల నుంచి భజన బృందం సభ్యులు పాల్గొని వీనులకింపైన భజన కీర్తనలతో పాటు భజన నిర్వహించారు. ఈ అఖండ భజనలో భూత్పూర్, అమిస్తాపూర్, తాటికొండ, శేరుపల్లి(హెచ్), హస్నాపూర్, వెలిచర్ల, గోప్లాపూర్, పోతులమడుగుతో పాటు బోయపల్లి, అప్పన్న పల్లి ప్రాంతాల నుంచి దాదాపు వంద మందికి పైగా భజన బృందం సభ్యులు పాల్గొని అఖండ భజన నిర్వహించారు. దుర్గామాత అమ్మవారి సన్నిధిలో అన్నదానం నిర్వహించారు.

దుర్గామాతను దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్ : భూత్పూర్ శ్రీఅంజనేయస్వామి ఆలయంలో కొలువుధీరిన దుర్గామాత అమ్మవారిని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, కమిషనర్ సురేందర్‌రెడ్డిదర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అఖండ భజన కార్యక్రమంలో దేవీశరన్నవ రాత్రుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు లిక్కి



భూత్పూర్ శ్రీఅంజనేయస్వామి ఆలయంలో అఖండ భజన నిర్వహిస్తున్న పది గ్రామాల భజన మండలి సభ్యులు

విజయ్‌కుమార్‌గౌడ్, ఉపాధ్యక్షుడు గొడుగు వెంకటరాజు, భూత్పూర్ భజన మండలి అధ్యక్షుడు సత్తూర్ కృష్ణయ్యగౌడ్‌తో పాటు భజన మండలి సభ్యులు గొడుగు మూర్తి, బజార్ పరుశురాం, దొబ్బలి టైలర్ కృష్ణయ్య, శ్యాంసుందర్ చారి, తిర్లపురం విజయ్. హస్నాపూర్ కొండయ్య, చీపర్ల శ్రీకాంత్, పిచ్చకుంట్ల నర్సింహులు. మద్దిగట్ల



భూత్పూర్‌లో కొలువుధీరిన దుర్గామాతను దర్శించుకుంటున్న మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్

అంజనేయులు గౌడ్, మేదరి నారాయణ, గోప్లాపూర్ శివలింగం, పట్నం రాములుతో పాటు నాయకులు సత్తూర్ అశోక్‌గౌడ్, వడ్ల బ్రహ్మయ్య, పులగుర్ల మల్లేష్, సత్తూర్ సురేష్‌గౌడ్, సత్తూర్ తిరుపతయ్య గౌడ్, సత్తూర్ రాకేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

### ఎంపిడిఓకు వినతి పత్రం ఇచ్చిన కార్మికులు

**ఇటిక్యాల, అక్టోబరు 08 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గ్రామాలలో పని చేస్తున్న పంచాయతీ కార్మికులకు నెలల తరబడి పెండింగ్ వేతనాలను చెల్లించి వారిని ఆదుకోవాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ ఆధ్వర్యంలో మంగళవారం ఎంపిడిఓ మహ్మద్ ఆజార్ మోహియుద్దిన్‌కు వినతి పత్రం ఇచ్చారు. మండలంలోని గ్రామ పంచాయతీలో దాదాపుగా 2 నెలల నుండి 8 నెలల దాకా గ్రామ పంచాయతీ వర్కర్లకు జీతాలు చెల్లించలేదని వినతి పత్రంలో వివరించారు. జీతాలు రాకుంటే ఏమి తిని బతకాలి ఎలా పని చేయాలని కనీసం జిల్లా కలెక్టర్ స్పెషల్ నిధుల నుండి వెంటనే గ్రామ పంచాయతీ వర్కర్లకు జీతాలు చెల్లించాలని కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేసి గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాలు ఇవ్వాలని లేని ఎడల రానున్న రోజుల్లో గ్రామ పంచాయతీ కార్మికులు మరోమారు ఆందోళన బాట పట్టక తప్పదని యూనియన్ నాయకులు హెచ్చరించారు. అంతేకాక మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని పెరిగిన ధరలకు అనుకూలంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కార్మికుల పట్ల అగౌరవపరిచే విధంగా మాట్లాడడం, కార్మికులను భయభ్రాంతులకు గురి చేయడం ఇది సరైన విధానం కాదని ఇకనైనా తమ తీరు మార్చుకొని కార్మికులకు వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని కానీ గ్రామ పంచాయతీ కార్మికుల పట్ల చిన్న చూపు చూడడం సరైన విధానం కాదని ఇకనైనా తతీరు మార్చుకుని కార్మికుల పట్ల సోదర భావంతో ఉండాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో హరీష్, గ్రామ పంచాయతీ వర్కర్ జిల్లా అధ్యక్షుడు జులకల్ మధు, ఇటిక్యాల మండల అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, గ్రామ పంచాయతీ వర్కర్స్ రాజు, బీచుపల్లి, జయమ్మ, జయంతి, పౌల్, జీవరత్నం, మద్దిలేటి, బిసన్న తదితరులు పాల్గొన్నారు.



ఎండింగ్ వేతనాలు చెల్లించాలని ఎంపిడిఓకు వినతి పత్రం ఇస్తున్న యూనియన్ నాయకులు, పంచాయతీ కార్మికులు

## అదుపు తప్పితే.. ప్రమాదమే...!

**చిన్నచింతకుంట, అక్టోబరు 08 ప్రభాతవార్త :** పొట్టకూటి కోసం సుదూర ప్రాంతాలకు కూలి పనులకై ప్రమాదమని తెలిసినా స్థాయికి మించి ఆటో, బొలేరో వాహనాల్లో తరలివెళ్తున్నారు. కూలీలు ప్రతిరోజు మండలంలోని వివిధ గ్రామాల నుంచి పదుల సంఖ్యలో ఆటో, బొలేరో వాహనాలలో కూలీ పనులకు కూలీలు తీసుకెళ్తున్నారు. ఎక్కడో ఒకచోట మితిమీరిన కూలీలతో వాహనాలు అదుపుతప్పి ప్రమాదం జరిగి విలువైన ప్రాణాలు పోతున్న సంఘటనలు మనం చూస్తూనే ఉన్నాం. పొట్టకూటి కోసం కూలీలు ప్రమాదం అని తెలిసిన కిక్కిరిసిన వాహనంలో కూలీ పనులకు వెళ్తున్నారు. ప్రస్తుతం పాఠశాలలకు సెలవు ఇవ్వడంతో విద్యార్థినీ, విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి కూలీ పనులకు వెళ్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కూలీలు ఇతర మండలాలకు వెళ్లి పత్తి తీసే కూలి పనులకు వెళ్తున్నారు. పత్తి తీసే కూలీకి డిమాండ్ ఉండడంతో స్థాయికి మించి వాహనాలలో కూలీలు వెళ్తున్నారు. కూలీలను తీసుకెళ్తున్న వాహనాలు ఏదైనా జరగరాని ప్రమాదం జరిగి విలువై కూలీల ప్రాణాలు పోతే ఆ కుటుంబాలకు భరోసా కల్పించే వారు ఎవరని ప్రశ్న తలెత్తుతుంది. కూలీలను తీసుకెళ్లి వాహనాల యజమానులు తమ వాహనాలలో స్థాయికి తగ్గ కూలీలను తీసుకెళ్లడమే మంచిదని పలువురు కోరుతున్నారు. స్థాయికి మించి కూలీలను తీసుకెళుతున్న వాహనాలపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించి కూలీలకు జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



బొలేరో వాహనంలో స్థాయికి మించి కూలీలు

### నడిగడ్డ ఇలువేల్పు దైవం శ్రీ జములమ్మ

## అమ్మవారిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్

**గద్వాల, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా జమ్మిచెడులో వెలసిన శ్రీశ్రీశ్రీ జములమ్మ అమ్మవారు పరుశరాముడు స్వామి వారిని మంగళవారం మున్సిపల్ చైర్మన్ బి.యస్ కేశవ్ దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అధికారుల ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికే స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమం మహా మంగళహారతి, కుంకుమార్చన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. 6వ రోజు శ్రీ ధనలక్ష్మీ దేవి అలంకరణ రూపంలో అమ్మవారిని దర్శించుకొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి తమ మొక్కలు తీర్చుకున్నారు. ఆలయ నిర్వాహకులు చైర్మన్ కేశవ్ కీ స్వామి వారి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించి జములమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందటం జరిగింది. ఈ సందర్భంగా గద్వాల ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో దిన, దిన అభివృద్ధి చెందాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జములమ్మ దేవస్థాన ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న చైర్మన్ కేశవ్

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దేవాలయానికి కుర్చీల వితరణ

**ఉప్పునుంతల, అక్టోబరు 08 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల కేదారేశ్వర ఆలయానికి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రూ. 40 వేల విలువ గల వంద కుర్చీలు వితరణ చేశారు. ఆలయంలో జరిగే కార్యక్రమాలకు వయో వృద్ధులు ఇబ్బందులు పడకుండా కూర్చోవడానికి కుర్చీలు లేకపోవడంతో వారు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొనే వాళ్ళని, దీంతో ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆలయానికి కుర్చీల వితరణ చేయాలని ముందుకు రావడం అభినందనీయమని పలువురు కొనియాడారు. కుర్చీలు వితరణ చేసిన వారిలో మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు పాపిశెట్టి బాల చంద్రయ్య, పాపిశెట్టి కుమారస్వామి, దాచేపల్లి కుమారస్వామి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, పురోహితులు శ్రీనివాస్ శర్మ, బంధ మనోహర్, కర్ణాకర్, బిల్లుకంటి రవి, దొంతు కుమారస్వామి, భూశెట్టి శ్రీనివాసులు, బంధం బాలకృష్ణ, దాచేపల్లి రాఘవేందర్, సాయిరాంగుప్తా, ఆలయ కమిటి చైర్మన్ కట్టా నారాయణరెడ్డి, కమిటి సభ్యులు కుమ్మరి ఉప్పునుంతల శేఖరాచారి, సీమర్ల జంగిరెడ్డి, కొత్త పెద్దజంగిరెడ్డి, కట్టా శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఉప్పునుంతల ఆలయానికి కుర్చీల వితరణ చేస్తున్న ఆర్యవైశ్యుల బృందం

## శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటి మెంబర్‌ను సన్మానించిన గ్రామస్తులు

**ఉప్పునుంతల, అక్టోబరు 08 ప్రభాతవార్త :** శ్రీశైలం ఉత్తర ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటి మెంబర్‌గా మండలానికి చెందిన కట్ట శేఖర్‌రెడ్డిని నియమించడంతో మంగళవారం మండలంలోని కంసానిపల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వెల్టూరి రేణయ్య ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. తమ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్ట శేఖర్‌రెడ్డిని నియమించడం పట్ల అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వెల్టూరి రేణయ్యతో పాటు గ్రామ యువ నాయకులు శ్రీనివాసులు, చెన్నకేశవులు, మల్లేష్, భాస్కర్, కిరణ్ పాల్గొన్నారు.



దేవస్థాన కమిటి డైరెక్టర్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

**మక్తల్, అక్టోబరు 08 ప్రభాతవార్త :** ఇటీవల కరీంనగర్‌లో జరిగిన 43వ షూటింగ్ బాల్ సబ్ జూనియర్స్ పోటీల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుండి మహ్మద్ ఫర్హాన్ (మక్తల్ లిటిల్ ఏంజెల్ స్కూల్), జి.దివ్య (గురుకుల బాలికల పాఠశాల రాంరెడ్డి గూడెం) అసమాన క్రీడా ప్రతిభను చాటి జాతీయస్థాయి సబ్ జూనియర్స్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, విశ్రాంత పీఈటీ బి.గోపాలం తెలిపారు. జి.దివ్య, మహ్మద్ ఫర్హాన్ నవంబర్ 27 నుండి 30 వరకు బీహార్ రాష్ట్రం బుద్ధగయాలో జరిగే 43వ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన మహ్మద్ ఫర్హాన్‌ను లిటిల్ ఏంజిల్స్ పాఠశాల ప్రిన్సిపల్ మహబూబ్ అలీ, కరస్పాండెంట్ జగదీష్, పిఈటీ బి. దామోదర్ తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.



జి. దివ్య

## పీపీలను సన్మానించిన అంజన్న యాదవ్



పిపిలకు జ్ఞాపికను అందజేస్తున్న అంజన్న యాదవ్

**దేవరకద్ర, అక్టోబరు08 ప్రభాతవార్త:** జిల్లా కోర్టు పిపిలను మంగళవారం లాల్‌కోట కెంగూర్ అంజన్న యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. మహబూబ్‌నగర్ జిల్లా కోర్టు పిపి సుదర్శన్‌గౌడ్‌తో పాటు అడిషనల్ పిపి అవాజ న్యాయవాది పిపి రత్నంలను ఈ సందర్భంగా అంజన్న యాదవ్ సన్మానించారు. వారికి పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. జ్ఞాపికలను కూడా అందజేశారు.

## వాసవిమాతకు తహసీల్దార్ పూజలు



తహసీల్దార్ కృష్ణయ్యను సన్మానిస్తున్న అర్చకుడు హరిశంకర్ శర్మ

**దేవరకద్ర, అక్టోబరు 08 ప్రభాతవార్త :** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని మంగళవారం తహసిల్దార్ కృష్ణయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా ఆయన వాసవిమాత దేవాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. దేవస్థానానికి వచ్చిన తహసిల్దార్ కృష్ణయ్యను అర్చకుడు హరిశంకర శర్మతో పాటు ఆర్యవైశ్య నాయకుడు కన్నయ్యశెట్టి తదితరులు సన్మానించారు.

## వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు..

**జడ్చర్ల, అక్టోబరు 08 ప్రభాతవార్త :** బాదేపల్లి పట్టణంలో విద్యా నగర్ కాలనీలో రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మంగళవారం శరన్నవరాత్రులు ఉత్సవాలలో భాగంగా అమ్మవారు అన్నపూర్ణా దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. గోనెల రాధాకృష్ణ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. గణపతి పూజ అమ్మవారికి అభిషేకం కుంకుమార్చన అలంకరణ అభిషేకం భక్తులు భక్తి గీతాలు ఆలపించారు. భజనలు నిర్వహించారు. విద్యానగర్ కాలనీలో శ్రీశ్రీశ్రీ సంతోషిమాత ఆలయంలో లక్ష్మీదేవి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఆలయంలో భక్తులతో సామూహిక అభిషేకం కుంకుమార్చన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



సంతోషిమాత ఆలయంలో



విద్యానగర్ కాలనీలో..

## మహిళా సంఘాల సభ్యులకు అవగాహన



మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పిస్తున్న బిపిఎంలు

**తెల్కపల్లి, అక్టోబరు 08 ప్రభాతవార్త:** స్త్రీనిధి బ్యాంకుల సహకారంతో మహిళా సంఘాలు జీవనోపా దులు అభివృద్ధి చేసుకోవాలని స్త్రీనిధి బిపిఎంలు అరుణాదేవి, సుధాకర్‌లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనంలో విఓఎలకు, సిసిలకు, ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా బ్యాంక్‌లింకేజీ కమ్యూనిటీ ఇన్వెస్ట్ మెంట్ ఫండ్ సమైక్యా ద్వారా అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తిలో భాగంగా బ్యాక్ అండ్ పౌల్ట్రీ గ్రౌండ్ చేయుటకు 30 రోజుల కోడి పిల్లలకు 85 నుంచి 100 రూపాయల చొప్పున తీసుకుని రెండు నెలలకు తిరిగి అమ్ము కొనుటకు స్వయం సహాయక సంఘాలలోని సభ్యురాళ్లకు అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా డైరీ పాల ఉత్పత్తి కేంద్రాలు ఎక్కువ మొత్తంలో ప్రతి గ్రామంలో స్త్రీనిధి ద్వారాబ్యాంకు నుంచి రుణాలు తీసుకుని జీవనోపాదులు అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. పుస్తక నిర్వహణ నెలకు సంబంధించిన లావాదేవీలను పుస్తకంలో రాయాలని కోరారు. కార్యక్రమంలో ఎపిఎం నిరంజన్, సిసిలు నరసింహ, సుజాత, నిరంజన్, మల్లేష్, ఖాజాజీ, జగదీష్, బాబు, అరుంధతి, విజయ, పరహత్, భార్గవి, శ్వేత, నాగలక్ష్మి, ఉమా, అంజలి, శాంతి, రేణుక, నాగేష్, శ్రీనిధి, రాము పాల్గొన్నారు.

## పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా కిష్టారెడ్డి

**వెల్దండ, అక్టోబర్ 08 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో నిర్వహించిన పీఆర్‌టీయూ టీఎస్ 35వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో వెల్దండ మండలం రాచూర్ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కిష్టారెడ్డిని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా జెడ్పీహెచ్‌ఎస్ వెల్దండలో జీహెచ్‌ఎంగా పనిచేస్తున్న రవీందర్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. అసోసియేట్ అధ్యక్షులుగా, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వెల్దండ మండలంలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు ఎంపిక కావడంతో జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల సురేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిస్వామిలతోపాటు పీఆర్‌టీయూ సంఘం ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల సమస్యల సాధనకు అన్ని విధాల కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన కిష్టారెడ్డి తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, అక్టోబర్ 08 ప్రభాతవార్త:** వెల్దండ మండలం చెర్కూర్ గ్రామానికి చెందిన కేశమోని లక్ష్మమ్మ వారం రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మంగళవారం మృతురాలి కుటుంబ సభ్యులను సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, తాలూకా గౌడ సంఘం కమిటీ కార్యదర్శి బుర్ర వెంకటయ్యగౌడ్‌లు పరామర్శించి గౌడ సంఘం తరుపున రూ.5వేలు, చెర్కూర్ గ్రామ గౌడ సంఘం తరుపున రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. గౌడసంఘం తరుపున మృతురాలి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామ న్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మట్ట విష్ణుగౌడ్, మాజీ ఎంపీటీసీ భీమయ్యగౌడ్, చెర్కూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు కేశమోని రామచంద్రయ్య, శంకరయ్య, వెంకటయ్య, భాషగౌడ్, శ్రీనుగౌడ్, రామకృష్ణగౌడ్, నందుగౌడ్ తదితరులు ఉన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న జిల్లా ఎస్పీ



**నారాయణపేట టౌన్, అక్టోబరు 08 ప్రభాతవార్త:** దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నారాయణపేట, సింగారం గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాన్ని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిం చారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాల తో, శాంతియుతంగా ఉండాలని, దేవి నవరాత్రి ఉత్సవాలను జిల్లాలో ప్రజలంతా వైభవంగా, శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్పీ కోరారు. దుర్గామాత మండపాల నిర్వాహకులు మండపాల వద్ద తగు జాగ్రత్తలు పాటించాలని, శోభాయాత్ర సమయంలో పోలీస్ శాఖ నుండి పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో నారాయణపేట సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శివశంకర్, సింగారం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఈఎస్ సీటు సాధించిన తాపి మేస్త్రి బిడ్డ



మెడికల్ సీటు పొందిన పూజితను సన్మానం దృశ్యం

**గద్వాల అక్టోబర్ 8, ప్రభాతవార్త:** గద్వాల పట్టణా నికి చెందిన తాపీ మేస్త్రి మాల కృష్ణ మాల పద్మా వతి కూతురు పూజిత మెడికల్ సీటును సాధిం చారు. సంఘారెడ్డిలోని ఎంఎన్ఆర్ మెడికల్ కాలేజ్‌లో సీటు సాధించారు. ఈ కుటుంబంలో కూడా ఇది వరకే అయన కుమారుడు కూడా మెడ కల్ సీటు పొంది ఎంబీబీఎస్ పూర్తి చేశారు ఒకే ఇంట్లో ఇద్దరు మెడికల్ సీట్లు పొందడం గమ నార్హం ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర నాయకుడు శ్రీనివాసులు పూజిత కు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాలసంగం నాయకులు మధు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీలో భూత్పూర్ నుంచి ఇద్దరికి అవకాశం



భూత్పూర్‌కు చెందిన సింధుజ



అమిస్తాపూర్‌కు చెందిన తేజస్విని

**భూత్పూర్, అక్టోబర్8, ప్రభాతవార్త:** ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో భూత్పూర్ పట్టణ మున్సిపాలిటీకి చెందిన ఇద్దరికి అవకాశం దక్కింది. భూత్పూర్ పట్టణ కేంద్రానికి చెందిన గడ్డమీది బోరింగ్ నర్సింహులు కూతురు సింధుజ, మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తా పూర్ పట్టణానికి చెందిన గడ్డం నవీన్ భార్య తేజస్వినిలు సెకండరీ గ్రేడ్ టీచర్స్‌గా అవకాశం దక్కిం చుకున్నారు. డీఎస్సీ మొదటి అటెంప్ట్‌లోనే అవకాశం దక్కించుకున్న సింధుజ, తేజస్వినిలను వారి తల్లితండ్రు లతో పాటు పలువురు అభినందించారు.

## సీడీసీ చైర్మన్‌గా చంద్రశేఖర్ రెడ్డి నియామకం



**కొత్తకోట అక్టోబర్ 08 ప్రభాతవార్త :** దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మండ లం రామకృష్ణాపురంకు చెందిన ప్రముఖ షుగర్ ఫ్యాక్టరీ చైర్మన్‌గా కొత్తకోట మున్సి పాలిటీ సీనియర్ నాయకులు పి చంద్రశేఖర్ రెడ్డి (గొల్లబాబు)ను నియమిస్తూ ఉత్తర్వులు ప్రభుత్వం నుండి జారీ అయింది. అందుకు సంబంధించిన నియామక పత్రాన్ని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రైతుల పక్షాన రైతు సమస్యలు పరిష్కరించే దిశగా కలిసి పని చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల కర్ణాకర్ రెడ్డి, సాయిలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌లో మూడవ స్థానం

**మహబూబ్‌నగర్, అక్టోబరు 08 ప్రభాతవార్త:** జిల్లా మహిళా బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో విద్యార్థినిలు మూడవస్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా వారిని జిల్లా బాస్కెట్‌బాల్ అధ్యక్షుడు జాకీర్ అడ్వకేట్, ప్రధాన కార్యదర్శి నసరుల్లా హైదర్, జిల్లా బాస్కెట్ బాల్ సంఘం సభ్యులు మీర్ ఖలేద్ అలీ, మహ్మద్ ఇలియాస్, కె. శంభాజీ, పారు ముకరం, శ్రీకాంత్ తదితరులు అభినందించారు.

## పిఆర్‌టియు రాష్ట్ర కార్యదర్శిగా అమరేంద్రసాగర్



అమరేంద్రసాగర్

**జడ్చర్ల, అక్టోబరు 08 ప్రభాతవార్త :** పిఆర్‌టియు టిఎస్ 35వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో బాలానగర్ మండలానికి చెందిన అమరేంద్రసాగర్ పిఆర్‌టియు టిఎస్ స్టేట్ సెక్రెటరీగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న 6 డిఎలలో కనీసం 3 డిఎలు అయిన దసరా పండుగలోపు ఇవ్వాలన్నారు. ఈ కుబేర్‌ను రద్దుచేసి ట్రెజరీల ద్వారానే ఉద్యోగుల వేతనాలు, ఇతర బిల్లులు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌ను తొందరగా ప్రకటించాలి. అదేవిధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని, పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను క్లియర్ చేయాలని ప్రభుత్వాన్ని విన్నవించు కుంటున్నామన్నారు.

# పేద ప్రజలకు సీఎం సహాయ నిధి గొప్ప వరం

### సీఎం సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, సినియర్ నాయకులు గడ్డం, విజయ్, ప్రతాప్‌గౌడ్

**గద్వాల, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** సీఎం సహాయ నిధి పేద ప్రజ లకు వరమని ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల నియో జకవర్గంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకుసీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అంద జేశారు. శ్రీనిధికి చికిత్సనిమిత్తం 13500 రూపాయలు, గంగన్నకు చికిత్స నిమిత్తం 19000 రూపాయలు, సురేష్ కు చికిత్స నిమిత్తం 58500 రూపాయలు చెక్కును మహానంది కు చికిత్సనిమిత్తం 18000 రూపాయలు, మహంకాళికి చికిత్స నిమి త్తం 24000 రూపాయలు చెక్కును, సరోజమ్మ భర్త సవా కు (చికిత్స)నిమిత్తం 15000 రూపాయలు చెక్కును. మహేష్, కుమారుడు సవరన్న కు (చికిత్స) నిమిత్తం 13500 రూపాయలు చెక్కును. జయలక్ష్మి భర్త పాగుంటకు (చికిత్స) నిమిత్తం 21000 రూపాయలు చెక్కును. పెద్ద నర్సింహులు కుమారుడు చిన్న చిన్నయ్యకు (చికిత్స) నిమిత్తం 5500 రూపాయలు చెక్కును. నర్శుభీకు చికిత్సనిమిత్తం 22500 రూపాయలు చెక్కును. రాము లమ్మకు చికిత్స నిమిత్తం 7500 రూపాయలు చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. పేద ప్రజలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరమైనదని, పేద ప్రజలు వైద్యం కోసం ఖర్చు పెట్టిన డబ్బులను సీఎం సహాయనిధి ద్వారా 50% డబ్బులను చెక్కు రూపంలో లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. పేద ప్రజలకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని పేర్కొన్నారు. ఆరోగ్య పరిస్థితి బాగలేక ఆసుపత్రి లో చేరి ఖర్చు పెట్టిన వారికి సంబంధించిన బిల్లులను సీఎం సహాయనిధి కింద నమోదు చేసుకున్న వారికి సహాయ రూపంలో లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా చెక్కులను అందజే యడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గడ్డం కృష్ణరెడ్డి, బండారి భాస్కర్, రమేష్ నాయుడు, మాజీ ఎంపీపీలు విజయ్ కుమార్, ప్రతాప్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్లుమాసుభాన్, క్యామ వెంకటేష్, కౌన్సిలర్లుదౌలు, నరహరి గౌడ్, నాయకులు సత్యన్నా, నర్సింహా రెడ్డి, జగదీశ్ రెడ్డి, రఘు శెట్టి, శేఖర్, బంగి సుదర్శన్, దౌలు, శేఖర్, మధుసూదన్ ఒడ్డి, రమేష్ రెడ్డి, నర్సింహులు, తుమ్మలనర్సిములు, గోపాల్, రంగస్వామి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి



బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి

**గద్వాల, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీ లో మహిళలు నిర్వహించిన బతుక మ్మ సంబరాల్లో ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి హాజర య్యారు. ఎమ్మెల్యే సతీమణి బతుకమ్మ, గౌరిమ్మ కు ప్రత్యేక పూజలు చేసి నిర్వహించారు. మహిళలతో కలిసి ఎమ్మెల్యే సతీ మణి బతుకమ్మ పాటలకు సందడి చేశారు. కాలనీ మహిళలు ఎమ్మెల్యే సతీమణికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. పట్టణంలో న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీ మహిళలు ఎంతో ఐక్యత భక్తిశ్రద్ధలతో బతుకమ్మ సంబరాలు జరుపుకోవడం చాలా సంతో షంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సాంస్కృతిక సంప్రాయాలు బతుకమ్మ సంబరాల్లో పండగ ను ఆడపడుచులకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చే పండగని తెలిపారు. రంగు రంగుల పూలతో బతుకమ్మ ను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బతుకమ్మ పండగ ప్రాముఖ్యతను ఆడపడుచులతో పంచుకుంటూ, బతుకమ్మలను పేర్చి ఆట పాటలతోకోలాటాలు, బొడ్డెమ్మలువేసి ఆడి పాడి బతుకమ్మ సంబరాలను సంతోషంగా జరుపుకున్నారు. బతుకమ్మ పండగ ముఖ్యంగా దసరా శరన్నవరాత్రి ఉత్సవములలోభాగంగా గౌరమ్మ ఆశీస్సులతో ప్రజలను చల్లగా చూడమని కోరుకున్నారు. ప్రజలం దరికీ ముందుగా దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు రాధా, హౌసింగ్ బోర్డ్ కాలనీ మహిళలు, నాయకులు, యూత్ తదితరులు పాల్గొన్నారు.

## జాతర పనులను వేగవంతం చేయాలి

- ◆స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్
- ◆జాతర మైదానంలో పరిసరాల పరిశీలన



జాతర పనులను పరిశీలిస్తున్న దృశ్యం

**చిన్నచింతకుంట, అక్టోబరు 08 ప్రభాతవార్త:** శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు సమీపిస్తుండడంతో జాతర మైదానం లోని పనులను వేగవంతం చేయాలని స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ శివేంద్రప్రతాప్ అధికారులను ఆదేశించారు. మంగళవారం శ్రీ కురుమూర్తి స్వామి జాతర మైదానంలో అధికారులతో కలిసి మైదానంలోని పరిసరాలను పరిశీలించారు. జాతర మైదానంలో పిచ్చిమొక్కలు అధికంగా ఉన్నాయని వాటిని వెంటనే తొలగించి పరి శుభ్రంగా ఉంచాలన్నారు. జాతరకు వచ్చే భక్తులకు మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి కుళాయిలను పూర్తిస్థాయిలో ఉంచాలని అధికారులను ఆదేశించారు. మూత్ర శాల, మరుగుదొడ్ల గదులను సిద్ధంగా ఉంచాలని ఆయన సూచిం చారు. స్వామివారి పుష్కరిణి పరిశుభ్రంగా ఉంచి భక్తులు స్నానాలు చేసేందుకు స్వామివారి పుష్కరిణిని నీటితో ఉంచాలని ఆయన తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పను లను వేగవంతంగా పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ అధికా రులను ఆదేశించారు. ఆయన వెంట మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ ఎల్లన్న, ఎంపిడిఓ సుధాకర్‌రెడ్డి, పంచా యతీరాజ్ డిప్యూటీ ఈఈ లక్ష్మణ్‌గౌడ్, దేవస్థాన జూనియర్ అసిస్టెంట్ శ్రవణ్ తదితరులు ఉన్నారు.

## చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేనేత నాయకుల వినతి



మంత్రికి వినతి పత్రం సమర్పిస్తున్న చేనేత కార్మికులు

**ఇటిక్యాల, అక్టోబరు 08 ప్రభాతవార్త:** చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ మంగళవారం అలంపూర్ పర్య టనకు వచ్చిన దేవాదాయ అటవిశాఖ మంత్రి కొండా సురేఖకు చేనేత నాయకులు వినతి పత్రం ఇచ్చారు. ఏఐసిసి కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రిని జోగు లాంబ గద్వాల జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు కోట నరసిం హులు కలిసి నేతన్నల సమస్యలపై వినతి పత్రం ఇచ్చి చేనేత కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అదేవిధంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రానికి సమీపంలో 2008వ సంవత్స రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం గద్వాల నేతన్నల అభివృద్ధి కొరకు కేటాయించిన 50 ఎకరాల భూమిని హ్యాండ్లూమ్ పార్కుగా ప్రకటిం చడం జరిగిందని ఆనాటి నుండి ఈనాటి వరకు ఆ పార్కును అభివృద్ధి చేయకపోవడం చాలా దురదృష్టకరమని గద్వాల జిల్లాలో చేనేత కార్మికులు చాలా మంది నివసించడానికి నివాస గృహాలులేక ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇళ్లలో చేనేత కార్మికులకు ప్రత్యేక వాటా కేటాయించాలని అదేవిధంగా హ్యాండ్లూమ్ పార్కులో హౌస్ కం వర్క్ స్కీం ఇంప్లిమెంటేషన్ చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని గతంలో ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు మళ్లీ పునరుద్ధరించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడం రామకృష్ణ, టిపిసిసి చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, రాజోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులిపాటి దస్తగిరి పగడాకుల శంకర్, మారుతి, వెంకటరమణ పాల్గొన్నారు.

## హర్యానా హ్యాట్రిక్‌పై బిజెపిలో సంబరాలు

### మహబూబ్‌నగర్ కార్యాలయంలో పటాకులు కాల్చి సంబరాలు చేసుకున్న శ్రేణులు



సంబరాలు చేసుకుంటున్న పార్టీ శ్రేణులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 08 ప్రభాతవార్త :** హర్యానా లో బిజెపికి హ్యాట్రిక్ విజయం సాధించిన సందర్భంగా బిజెపి శ్రేణులు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంబరాలు చేసుకున్నారు. పటాకులు కాల్చిమిఠాయిలు పంచి తమసంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా భారతీయ జనతా పార్టీ పాలమూరు జిల్లా కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. తెలంగాణలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోను విజయకే తనం ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నిక ల్లో తెలంగాణలో అధికారం ఏర్పాటు చేసేది బిజెపి ప్రభుత్వమే అని జోస్యం చెప్పారు. సంబరాల్లో క్రమశిక్షణకమిటి రాష్ట్ర సభ్యు రాలు జి.పద్మజరెడ్డి, జిల్లాఅధ్యక్షుడు పి.శ్రీనివాస్‌రెడ్డి, కిరణ్‌కు మార్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, బిజెపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవరకద్ర పూర్వ విద్యార్థికి సముచిత స్థానం

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా మల్లు నరసింహారెడ్డి నియామకం

### నేడు భూత్పూర్‌లో నరసింహారెడ్డి ప్రమాణస్వీకారం



మల్లు నరసింహారెడ్డి

**దేవరకద్ర, అక్టోబరు 08 ప్రభాతవార్త:** దేవరకద్ర పూర్వ విద్యా ర్థికి సముచిత స్థానం లభించింది. దేవరకద్ర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1985,86 10వ తరగతి పూర్తి చేసిన కోటకదిర గ్రామానికి చెందిన మల్లు నర్సింహారెడ్డిని కాంగ్రెస్‌ప్రభుత్వం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమించింది. ఈ మేరకు బుధవారం భూత్పూర్‌లో ఆయన జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయను న్నారు. కార్యక్రమానికి జిల్లాలోని ఎమ్మెల్యే లతో పాటు సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు హాజరవుతున్నారు. కార్యక్రమానికి మల్లు నరసింహారెడ్డితో కలిసి చదువు కున్న ఆయన స్నేహితులు ఆయన పూర్వ విద్యార్థులు కూడా కార్యక్ర మానికి పెద్ద ఎత్తున తరలి వెళ్లడానికి సన్నాహాలు చేస్తున్నారు.

## స్కందమాతగా కన్యకా పరమేశ్వరి అమ్మవారు





**జడ్చర్ల, అక్టోబరు 08 ప్రభాతవార్త:** దేవి శరన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా 6వ రోజు స్కందమాతగా దర్శనం ఇస్తున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిదేవిగా దర్శనమిచ్చారు. భక్తులు వందలాదిగా తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అదేవిధంగా శ్రీశ్రీ సకల దేవతల దేవస్థానంలో దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని, ఆరవరోజు శ్రీలలితా త్రిపుర సుందరి దేవిగా అమ్మవారు దర్శనమిస్తున్నారు. మంగళవవారం అమ్మవారిని పూలతో అలంకరించారు. ఉదయం విశేష పంచామృతాభిషేకాలు, సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయినగర్ కాలనీ వాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి అలంకరణలో వాసవీ మాత



**పెబ్బేరు అక్టోబర్ 08 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణంలో దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా పెబ్బేరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పెబ్బేరు పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమే శ్వరి ఆలయంలో అమ్మవారు 6వ రోజుసోమవారం శ్రీ లక్ష్మీ దేవి అలంకరణలో భక్తుల కు దర్శనమిచ్చారు. 1,11,11,111 ఒక కోటిపదకొండు లక్షల పదకొం డు వేల నూట పదకొండు రూపాయలతో అలంకరణఈ సంద ర్భంగాఆలయ పూజారి కిట్టుస్వామి అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలోఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రూ. 2,03,300 నోట్లతో అమ్మవారికి అలంకరణ



కరెన్సీతో అమ్మవారిని అలంకరించిన దృశ్యం

**చిన్నచింతకుంట, అక్టోబరు 08 ప్రభాతవార్త:** మండలంలోని వివిధ గ్రామాలలో దేవీ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభ వంగా భక్తి శ్రద్ధలతో జరుగుతున్నాయి. మంగళవారం అమ్మ వారు శ్రీమహాలక్ష్మిదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కురుమూర్తి గ్రామంలో రూ.2,03,300 నోట్లతో దుర్గామాతకు అలంకరించారు. అమ్మవారు శ్రీ మహాలక్ష్మిదేవి అవతారంలో దర్శనమివ్వడంతో మహాలక్ష్మికి ప్రతి రూపంగా కొలిచే నగదుతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. పల్లమర్రి గ్రామంలో అమ్మవారికి రూ.51 వేల నోట్లతో అలంకరించారు. మాజీ సర్పంచ్ రవిందర్‌రెడ్డి దంప తులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. మండలంలోని పర్దిపూర్, లాల్‌కోట, దమగ్నాపూర్, ముచ్చింతల, అప్పంపల్లి, తిరుమలా పూర్, చిన్నచింతకుంట తదితర గ్రామాలలో దేవీ నవరాత్రుల ఉత్సవాలలో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. రాత్రి వేళల్లో సాంస్కృతికంగా కార్యక్రమాలలో భాగంగా మహిళలు బొడ్డెమ్మలు, చిన్నారులు కోలాటాలతో సందడి చేస్తున్నారు.

## రూ.19,191919 కరెన్సీ నోట్లతో లక్ష్మీదేవిగా వాసవీమాత



**మక్తల్ టౌన్, అక్టోబరు 08 ప్రభాతవార్త:** పట్టణంలో వెలసిన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 19వ దేవి నవ రాత్రి ఉత్సవాలలో 19,19,1919 కరెన్సీ నోట్లతో లక్ష్మీదేవిగా వాసవి మాత భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి అభిషేకము, గణపతి ప్రార్థన, కలశపూజ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం బతుకమ్మ, చిన్నారులు భక్తి పాటలతో నృత్యాలు చేశారు. అనంతరం పల్లకిసేవ, అమ్మవారిని హంసవాహనంపై ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు. వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. కమిటి సభ్యులు మాట్లాడుతూ గురు వారం తెప్పోత్సవం నీటిలో అమ్మవారిని హంసవాహనంపై కొలనులో భక్తులకు దర్శనం ఇస్తారు. కావు న పట్టణ పరిసర గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు అందరు పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలనికోరారు. కార్యక్రమంలో ఆర్య వైశ్యసంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం చిన్నారులు, పెద్దలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## మహాలక్ష్మిదేవి అవతారంలో దుర్గాదేవి



పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

**తెల్కపల్లి, అక్టోబరు 08 ప్రభాతవార్త:** దేవి శరన్నవరాత్రి ఉత్స వాలలో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అదేవిధంగా శ్రీ త్రిముఖ దుర్గాదేవి ఆలయంలో మంగళవవారం 6వ రోజు మహాలక్ష్మీదేవి అవతారంలో దుర్గా దేవి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు మారాజు ఉమాపతి ఆచార్యులు ఆధ్వర్యంలో అమ్మ వారికి మహిళల ద్వారా అమ్మవారికి కుంకుమార్చన వంటి ప్రత్యేకపూజలు నిర్వహించారు. భక్తులకు పరమా న్నం, పెరుగన్నం, దద్దోజనంతోపాటుతీర్థ ప్రసాదాలు అందజేశారు.

## లలితమాతగా భక్తులకు అమ్మవారి దర్శనం



**వంగూరు, అక్టోబర్ 08 ప్రభాతవార్త:** వంగూరు మండల కేంద్రంలోని గెల్వ లాంబ మాత ఆలయ ప్రాంగణంలో గెల్వాలంబ మాత యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠిం చిన దుర్గామాత సోమవారం లలితమాతగా భక్తులకు దర్శన మిచ్చారు. రాత్రి గెల్వలాంబ మాతఆలయ మాజీ చైర్మన్ వెంకటస్వామి దంపతులు, కుటుంబ సభ్యులతో కలిసి అమ్మ వారికి ప్రత్యేక పూజలు గావించారు. కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# సీఎం రాకకు ఏర్పాట్ల పరిశీలన..



సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

మొదటిపేజీ తరువాయి భాగం..

అధికారులకు సమావేశం నిర్వహించి జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 12న కొండారెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించే విజయదశమి ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొండారెడ్డిపల్లి గ్రామానికి రానున్నారని, అందుకు సంబంధించిన ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామంలో గత కొన్ని రోజుల నుంచి జరుగుతున్న అభివృద్ధి పనులకు పురోగతిపై కలెక్టర్ అధికారులతో చర్చించారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత మొట్ట మొదటి సారిగా స్వంత గ్రామానికి సీఎం హోదాలోగ్రామానికి వస్తున్న నల్లమల్ల ముద్దుబిడ్డ సీఎం రేవంత్‌రెడ్డికి అత్యంత ఘన స్వాగత ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సూచించారు. గ్రామంలో అత్యంత వైభవంగా ఏర్పాట్లు జరిపేలా సీఎం ఊరేగింపు, తదితర అంశాలపై అధికారులకు దిశా,నిర్దేశం అందించారు. సీఎం రాక సందర్భంగా ట్రాఫిక్ పార్కింగ్ ఏర్పాట్లను పకడ్బందిగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ అధికారులకు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ సూచించారు. భద్రత పరమైన అంశాల పట్ల పలు సూచనలు చేశారు. సంబంధిత శాఖ అధికారులు, పోలీస్ అధికారులు సమన్వయంతోపనిచేయాలని ఆయన సూచించారు. దసరా పండుగ రోజు ముఖ్యమంత్రి కార్యక్రమానికి అధికారులందరు సమన్వయంతో పనిచేసి గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నందుకు ప్రతి ఒక్కరికి గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎనుముల కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# వైద్యులు ఎల్లప్పుడు ప్రజలకు సేవలు అందించాలి







గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ సంతోష్

మొదటిపేజీ తరువాయి భాగం..

ఎప్పటికప్పుడు ఆసుపత్రికి సమయానికి హాజరై, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదని వైద్యులను ఆదేశించారు. ఆసుపత్రిలోని ఔట్ పేషెంట్, ఇన్ పేషంట్ వివరాలను కంప్యూటర్ ద్వారా పరిశీలించి వివరాలను ఆన్ లైన్ లో సక్రమంగా నమోదు చేయాలని అన్నారు.ఫార్మసీలో అందుబాటులో ఉన్నఅన్ని మందులు,సక్రమంగా, ఉంచుకోవాలని అధికారులకు ఆదేశించారు.ప్రతి మందుపై స్పష్టమైన పేర్లతో లేబుల్స్ ఉండాలని,మందులను వర్గీకరించి,గందరగోళం లేకుండా చక్కగా అమర్చాలని సూచించారు.అలాగే, ఫార్మసీ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా నిరంతరం శుభ్రత పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎక్స్‌రే, ఈసీజీ, డయాలసిస్ యూనిట్లను కూడా పరిశీలించి, పరికరాలు సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచేందుకు తీసుకోవలసిన చర్యలు, రోగులకు ల్యాబ్ టెస్టుల త్వరగా పూర్తి చేసి రిపోర్టుల సమయానికి అందించాలనిఅన్నారు.బ్లడ్ స్టోరేజ్ యూనిట్‌ను పరిశీలించి, ఎల్లప్పుడూ అవసరమైన రక్తంనిల్వ ఉండేలా చూడాలని ఆదేశం చారు. ఆరోగ్యశ్రీ, హెల్త్ కార్డుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.మున్సిపల్ కమిషనర్ సరస్వతి, డాక్టర్స్ లక్ష్మమ్మ, ఫణీంద్ర, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

**ఇటిక్యాల,అక్టోబరు 08 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తా సమీపంలోని జాతీయ రహదారి సర్వీస్‌రోడ్డు పక్కన మూత్ర విసర్జనకు వెళ్లి ప్రమాదవశాత్తు కింద పడగా సర్వీస్ రోడ్డుకు ఉన్న ఇనుప కడ్డీ నోట్లో బలంగా గుచ్చుకోగా అక్కడికక్కడే కృష్ణారెడ్డి (68) మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.వివరాలు ఇలా ఉన్నాయి.మృతుడు కోస్గి కృష్ణారెడ్డి బిఎస్ఎన్ఎల్‌లో లైన్‌మెన్‌గా పనిచేసి రిటైర్డ్ అయ్యి కొత్తకోటలో ఉంటున్న మృతుడు కృష్ణారెడ్డి మంగళవారం ఉదయం 10గం.ల సమయంలో తన సొంత పని నిమిత్తం కొత్తకోట నుండి ఎర్రవల్లి చౌరస్తాకు వచ్చి సర్వీస్ రోడ్డులో వెళ్తుండగా అక్కడే ఇనుప గ్రిల్ పక్కన మూత్ర విసర్జన చేస్తుండగా ప్రమాదవశాత్తు ఇనుప గ్రిల్ పడగా ఇనుప కడ్డీ బలంగా నోటిలో గుచ్చుకోవడంతో అక్కడే మృతి చెందినట్లు మృతుని భార్య కోస్గి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

## దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్యే



**నారాయణపేట టౌన్,అక్టోబరు08 ప్రభాతవార్త:** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం దామరగిద్ద మండల పరిధిలోని వత్తుగుండ్ల, కంసాన్‌పల్లి గ్రామాల్లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే పర్ణికరెడ్డి పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లోని దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే పర్ణికరెడ్డి మాట్లాడుతూ దసరా, దీపావళి పండగ వేడుకలను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని గ్రామంలో అన్ని విధాల మంచి జరగాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నారాయణపేట మార్కెట్ కమిటి ఛైర్మన్ సదాశివరెడ్డి, పుట్టి ఈదప్ప, హన్మంతుతో పాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఉన్నారు.

## కాంగ్రెస్ కూటమికి చెంపపెట్టులాంటిది..

### - హర్యానాలో బీజేపీ విజయంపై ఎంపీ డీకే అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 8, ప్రభావార్త:** హర్యానాలో మంగళవారం వెలువడిన అసెంబ్లీ ఫలితాల్లో బీజేపీ విజయంకేతనం ఎగురవేయడంపై మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ హర్షం వ్యక్తం చేశారు.బీజేఈపీపై ప్రజలకు ఉన్న నమ్మకం మరోసారి రుజువైందన్నారు. కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాలు హర్యానాలోపని చేయలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ కూటమికి ఇది ఒక చెంపపెట్టు లాంటిదని చెప్పారు. దేశ ప్రజలు బీజేపీ వైపే ఉన్నారని, మోడీ ప్రజారంజక పాలనకు ఇది ఒక నిదర్శనమన్నారు. తెలంగాణలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయదుందుభీ మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు బీజేపీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ జెండా ఎగురవేయం ఖయమన్నారు.

## పంతుళ్ల పండుగ

మొదటి పేజీ తరువాయి భాగం..

సంతోష్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల జాబితాను డీఈవో నాగర్‌కర్నూల్ వెబ్‌సైట్లో పొందపర్చినట్లు పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి 243 పోస్టులు నోటిఫై చేయగా 243 మందిని ఎంపిక చేసినట్లు కలెక్టర్ విజయేంద్ర బోయి తెలిపారు. ఎంపికైన 243 మంది ఎల్బీ స్టేడియంలో సీఎం చేతులమీదుగా నియామక పత్రాలు అందుకోనున్నారు. ఈమేరకు నేటి ఉదయం 8గంటలకు మహబూబ్‌నగర్ బాలుర జూనియర్ కళాశాలలో రిపోర్ట్ చేయాలని, వారిని 6ప్రత్యేక బస్సుల ద్వారా హైదరాబాద్‌కు తరలించనున్నట్లు వెల్లడించారు. భోజనం,డిన్నర్,తాగునీరు, ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రతి బస్సుల్లో మండల విద్యాధికారి,వైద్య ఆరోగ్య శాఖ నుంచి ఏఎన్ఎం, పోలీస్,సీఆర్‌పీ, ఆర్ఐ, ఆఫీస్ సబార్డినేట్‌లు సహాయంగా ఉంటారని తెలిపారు.

## చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మంత్రి వినతి

**ఇటిక్యాల,అక్టోబరు 08 ప్రభాతవార్త:** చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ మంగళవారం అలంపూర్ పర్య టనకు వచ్చిన దేవాదాయ అటవిశాఖ మంత్రి కొండా సురేఖకు చేనేత నాయకులు వినతి పత్రం ఇచ్చారు. ఏఐసిసి కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రిని జోగు లాంబ గద్వాల జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు కోట నరసిం హులు కలిసి నేతన్నల సమస్యలపై వినతి పత్రం ఇచ్చి చేనేత కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అదేవిధంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రానికి సమీపంలో 2008వ సంవత్స రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం గద్వాల నేతన్నల అభివృద్ధి కొరకు కేటాయించిన 50 ఎకరాల భూమిని హ్యాండ్లూమ్ పార్కుగా ప్రకటిం చడం జరిగిందని ఆనాటి నుండి ఈనాటి వరకు ఆ పార్కును అభివృద్ధి చేయకపోవడం చాలా దురదృష్టకరమని గద్వాల జిల్లాలో చేనేత కార్మికులు చాలా మంది నివసించడానికి నివాస గృహాలులేక ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇళ్లలో చేనేత కార్మికులకు ప్రత్యేక వాటా కేటాయించాలని అదేవిధంగా హ్యాండ్లూమ్ పార్కులో హౌస్ కం వర్క్ స్కీం ఇంప్లిమెంటేషన్ చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని గతంలో ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు మళ్లీ పునరుద్ధరించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడం రామకృష్ణ, టిపిసిసి చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, రాజోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులిపాటి దస్తగిరి పగడాకుల శంకర్, మారుతి, వెంకటరమణ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు చేయాలి

మొదటి పేజీ తరువాయి భాగం..



మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్రబోయి, హాజరైన అధికారులు

ధాన్యంక్వింటాలుకు రూ.2320 సాధారణ రకానికి రూ.2300లు, సన్నరకం ధాన్యానికి అదనంగా రూ. 500లు బోనస్ చెల్లించి కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, కాంటాలు, టార్పాలిన్లు, గన్ని సంచులు వెంటనే కొనుగోలు కేంద్రాలకు పంపాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు త్రాగునీరు, టెంటు, మద్దతు ధర సూచిస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 17 శాతం తేమ మించకుండా నిర్ణీత నాణ్యతా ప్రమాణాల ప్రకారం ధాన్యం తీసుకువచ్చేలా రైతులకు వ్యవసాయఅధికారులు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మోహన్‌రావు మాట్లాడు తూ ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే సకాలంలో ట్యాబ్ ఎంట్రీ చేయించి 48 గంటల్లో రైతుల ఖాతాల్లో జమచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ట్యాగ్ చేసిన మిల్లుకు మాత్రమే ధాన్యం పంపాలని అన్నారు. వ్యవసాయ అధికారుల వద్ద ఉన్న వరి కోతల వివరాల ఆధారంగా రైతుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు.సమావేశంలో డిఆర్‌డిఓనర్సింహులు, సివిల్ సప్లై అధికారి వెంకటేష్,పౌర సరఫరాల సంస్థ డిఎం విక్రమ్, జిల్లా వ్యవసాయ అధికారివెంకటేశ్వర్లు, జిల్లా సహకార అధికారి శంకరాచారి, జిల్లా మార్కెటింగ్ అధికారి బాలమణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి వ్యక్తి దైవచింతనను అలవర్చుకున్నప్పుడే మానవ జన్మకు సార్థకత

### నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికరెడ్డి

**నారాయణపేట టౌన్,అక్టోబరు 08 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకొన్నప్పుడే మానవ జన్మకు సార్థకత లభిసుందని బతుకమ్మ సంబరాలతో పాటు దసరా, దీపావళి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికరెడ్డి అన్నారు. సోమవారం రాత్రి పట్టణంలోని బహార్‌పేట, తిరుమలగుట్ట, వెంకటేశ్వర స్వామి దేవాలయం, శరన్నవరాత్రుల సందర్భంగా, అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు భక్తులకు అన్నదానం ప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ గందె అనసూయ చంద్రకాంత్, కౌన్సిలర్లు విజయలక్ష్మి, కార్తీక్ నారాయణమ్మ, వెంకట్రాములు, బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావ్ నామోజీ, సత్యయాదవ్, పట్టణ బిజెపి అధ్యక్షులు మిర్చి వెంకటయ్య. మాజీ కౌన్సిలర్ గోపాల్ యాదవ్, రాము, బికెఎస్ నాయకులు ఎంకోబ అనంత్‌రెడ్డి బాలప్ప, ప్రభు, తంగు విశ్వనాథ్, గొడుగు లక్ష్మినారాయణ, శ్రీనివాస్ మాజీ మండల అధ్యక్షులు మల్లప్ప, వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటి సభ్యులు, అర్చకులు, అమ్మవారి భక్తులు, ప్రజలందరు, ఆలయ అర్చకులు, మురళీకృష్ణతో పాటు ఆకుల వెంకటప్ప పాల్గొన్నారు.

## గద్వాల పట్టుచీరలు నేయడంలో నేతన్నల కృషి

### గద్వాల పట్టుచీరలను కొనుగోలు చేసిన మంత్రి సురేఖ



నేతన్నలు గద్వాల పట్టుచీరను పరిశీలిస్తున్న మంత్రి కొండా సురేఖ

**ఇటిక్యాల,అక్టోబరు 08 ప్రభాతవార్త:** గద్వాల పట్టు చీరలను నేయడంలో నేతన్నల కృషి పట్టుదల ఎంతో ఉందని గద్వాల పట్టుచీరలు ఎంతో ప్రాముఖ్యత కలిగినవని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మంగళవారం అలంపూర్ జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న దేవాదాయ శాఖ మంత్రి కొండాసురేఖకు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, గద్వాల పట్ట చీరల గొప్పతనాన్నిగూర్చి చెప్పడంతో పాటు మంత్రికి గద్వాల పట్టు చీరలు తెప్పించి చూయించారు. గద్వాల పట్టు చీరలపై మక్కువతో అలంపూర్ నియోజకవర్గంలోని రాజోలి గ్రామంలో చేనేత కార్మికులు మగ్గంతో నేసిన గద్వాల చేనేత చీరలను చూసి పట్టు చీరలు నేయడంలో రాజోలి నేతన్నల కష్టం, కృషి, నైపుణ్యం ఇట్టే కనిపిస్తుందని అలాగే గద్వాల పట్టు చీరలను చూసిన మంత్రి కొండా సురేఖ చేనేత కార్మికుల వద్ద కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ చేనేత వస్త్రాలు ప్రతి ఒక్కరు వాడాలని దాని ద్వారా పారిశ్రామికవేత్తలు కాకుండా నేతన్నలకు ఉపాధి దొరుకుతుందని మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడిన వారం అవుతామన్నారు.

## కలెక్టరేట్‌లో బతుకమ్మ సంబరాలు

### పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి







**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు08 ప్రభాతవార్త :** బతుకమ్మ పండగ వేడుకలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించు కోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో మంగళవారం బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. తొలుత బతుకమ్మకు పూజ కార్యక్రమాలు నిర్వహించి మహిళా శిశు సంక్షేమశాఖ ఉద్యోగినులు, సిబ్బందితో కలిసి కలెక్టర్ బతుకమ్మ ఆటపాటల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రజలకు బతుకమ్మ వేడుకల శుభాకాంక్షలు తెలియజేస్తూ సంబరాలను ఘనంగా ఆటపాటలతో నిర్వహించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా, డిఆర్‌డిఓ నర్సింహులు,డిపిఆర్ఓ శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఇస్రానాయక్, మహిళా శిశు సంక్షేమ శాఖ ఉద్యోగినులు అంగన్‌వాడి టీచర్‌లు, సఖి సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ధైర్యంగా పని చేస్తాం..

మొదటి పేజీ తరువాయి భాగం..

ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. మక్తల్ పట్టణం, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 163 మంది కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల లబ్ధిదారులకు మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆయన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ సతీష్‌కుమార్, మున్సిపల్ చెర్‌పర్సన్ పావని, మాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డి, గణేష్ కుమార్, రవికుమార్, గడ్డం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాబోయ్ దొంగలు..

మొదటి పేజీ తరువాయి భాగం..




కంటిమీద కునుక లేకుండా చేస్తున్నారు. పథకం ప్రకారం తాళాలు వేసిన ఇల్లని టార్గెట్ చేస్తున్నారు. పెబ్బేర్ పట్టణంలో వారం లోనే పలు కాలనీలోని ఇండ్లలోకి చొరబడ్డారు ఒక పథకం ప్రనఆరం దుండగులు వరుస చోరాలకు పాల్పడుతున్నారు. ముఠాలు రెచ్చిపో తున్న వరుస దోపిడీలు దొంగతనాలతో అంతరాష్ట్ ముటాలు హల్చల్ చేస్తున్నాయి ఏటీఎం దోపిడి మరువకముందే పెబ్బేర్ లో మరో రెండు ఇండ్లు ఒక షాపు దొంగిలించారు. దొంగలు రూటు మార్చారు రాత్రిపూట కాకుండా పట్టపగలే దొంగతనాలకు తెగబడు తున్నారు. ఇంటికితాళం ఉందంటే చాలు నిమిషాల వ్యవధిలో పని కానిచ్చి పారిపోతున్నారు.ఉద్యోగులు, కూలీలు చేసుకునే ఇళ్లలోనే జరుగుతుండడం విశేషపండుగా పూట చుట్టాల ఇండ్లకు పోవడానికి దొంగల బాధ వల్ల ఆలోచిస్తున్నారు ఏం చేయాలో తెలియక ఇంటి ముందే బిక్కు బిక్కు అంటూ దగ్గరనే ఉంటున్నారు. ఇప్పటికైనాపెబ్బేర్ పట్టణం చాలా పెద్దగా ఉన్నందువలన పట్టణానికి తగ్గట్టు పోలీసులు పహార పెంచాలని ప్రజలు కోరుతున్నారు.

## లక్ష్మిదేవి అలంకరణలో అమ్మవారు



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**కల్వకుర్తిరూరల్, అక్టోబర్ 08 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం తుర్కలపల్లి గ్రామంలో దుర్గాదేవీ యూత్ ఆధ్వర్యంలో దేవీశరన్నవ రాత్రోత్సవాలు అంగరంగా వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 6వ రోజు అమ్మవారు లక్ష్మిదేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు వంశీకృష్ణ ఆధ్వర్యంలో అమ్మవారికి నిత్య పూజలందిస్తున్నారు. యూత్ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అర్చన కార్యక్రమాలు నిర్వహిస్తూ నిష్ట నియమాలతో కొలుస్తున్నారు. కార్యక్రమంలో దుర్గామాత యూత్ కమిటీ సభ్యులు సైదులు, శివ, శేఖర్, మల్లేష్, వంశీ, జగదీష్, వరుణ్ తదితరులు ఉన్నారు.

## 43వ సారి రక్తదానం చేసిన టంకరి శివప్రసాద్




తెల్ల రక్త కణాలను దానం చేస్తున్న టంకరి శివప్రసాద్

**మహబూబ్‌నగర్,అక్టోబరు 08 ప్రభాతవార్త:** సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు టంకరి శివప్రసాద్ యాదవ్ 43వ సారి ఓ +పాజిటివ్ తెల్ల రక్తకణాలు దానం చేశారు. పట్టణానికి చెందిన చిన్నబాబుకు డెంగ్యూతో బాధపడుతూ నోబుల్ ఆసుపత్రిలో చేరగా చిన్నబాబుకి ఓ+పాజిటివ్ తెల్ల రక్తకణాలు అవసరం పడుతుందని వైద్యులు నిర్ధారించగా ఈ విషయం తెలుసుకున్న సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు టంకరి శివప్రసాద్ యాదవ్ వెంటనే స్పందించి రామచంద్రాపూర్ గ్రామం నుంచి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓ+పాజిటివ్ తెల్ల రక్తకణాలు దానం చేసి బాబు ప్రాణాలు కాపాడారు. దీంతో కలిపి ఇప్పటికి నలభై మూడు (43)వ సారి రక్తదానం చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు.

## పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించిన ఎస్పీ



పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ

**నారాయణపేట టౌన్,అక్టోబరు 08 ప్రభాతవార్త :** నూతన రూరల్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులు చివరి దశలో ఉన్న సందర్భంగా మంగళవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ భవనాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్ఓ గది, ఫిర్యాదుదారుల హాల్, లాకప్‌లను, పోలీస్ సిబ్బంది విశ్రాంతి గదిని పరిశీలించి, పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులు, ఎలక్ట్రానిక్, మంచినీరు వసతి తదితర పనులు ఫినిషింగ్ వర్క్ వేగవంతంగా, త్వరగా పూర్తి చేయాలని,పోలీస్ స్టేషన్‌లో ఉపయోగించే ఫర్నీచర్ ఇతర స్టెషనరీని నాణ్యమైనవిగా ఉండాలనిఅధికారులకు సూచించారు. కార్యక్రమంలో నారాయణపేట సిఐ శివశంకర్, రూరల్ ఎస్సై రాముడు, హౌసింగ్ ఏఈ సాయికుమార్, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి అవతారంలో దుర్గామాత



**దేవరకద్ర,అక్టోబరు 08 ప్రభాతవార్త :** దేవరకద్రలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో దుర్గామాత అమ్మవారు మంగళవారం మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు అమ్మవారు వివిధ రూపాలలో భక్తులకు దర్శమిస్తున్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని 44,44,444,44 పైసలతో అలంకరించారు. ఈసందర్భంగా అర్చకుడు హరిశంకరశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి వివిధ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం కమిటి ఛైర్మన్ కల్వ కన్నయ్యశెట్టితో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.